కర్నూలు | నంద్యాల
వార్త
23 నవంబర్, 2024 శనివారం పేజీలు 4

## అంగన్‌వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, త్రాగునీటి పైపులైన్ నిర్మాణ పనులు పూర్తిచేయండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలోని 439 అంగన్వాడి కేంద్రాల్లో టాయిలెట్లు, త్రాగునీటి పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టి పెండింగ్‌లో ఉన్న 73 పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులను, సిడిపిఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి విడియోకాన్ఫరెన్స్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, మంచినీటి సౌకర్యంపై ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు సిడిపిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 439 అంగన్‌వాడీ కేంద్రాల్లో 231 టాయిలెట్లకు గాను 191 పూర్తి అయ్యాయని పెండింగ్‌లో ఉన్న 40 టాయిలెట్ల నిర్మాణం, అలాగే 425 తాగునీటి పైప్‌లైన్లకు గాను 390 పూర్తిచేశారని మిగిలిన 33 తాగునీటి పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులను సిడిపిఓలను ఆదేశించారు. జిల్లాలో 101 సాక్ష్యం అంగన్‌వాడీల ఏర్పాటుకు ప్రభుత్వం ఎంపిక చేసిందని ఈమేరకు పోషక విలువలు ప్లేయింగ్ కిట్స్ సరఫరాకు టెండర్లు ఖరారు చేసి 11 పోషక విలువల గల పదార్థాలు మరియు ప్లేయింగ్ కిట్స్‌ను ఎంపిక చేశామన్నారు. సఖీ వన్ స్టాఫ్ సెంటర్ బేటి పడావో బేటి పచావో 100శాతం పోషణ అభియాన్ కిట్లు పిల్లల హాజరు నమోదు శాతం గ్రోత్ మానిటరింగ్ ఎఫ్ఆర్ఎస్, బాలాంమృతం పాలు, గుడ్లు తదితర అన్ని ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

## ఫైరింగ్ పై.. పరిజ్ఞానం పెంచుకోండి

**: వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో జిల్లా ఎస్పీ బిందు మాధవ్**

**కర్నూలు, నవంబర్ 22, ప్రభాతవార్త :** కర్నూలు పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు. శుక్రవారం ఆయన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు. ఏ.కె 47, ఎస్ఎల్ఆర్ , పిస్టల్ ల ద్వారా జిల్లా ఎస్పీ ఫైరింగ్ సాధన చేశారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కర్నూలు మండలం, దిన్నేదేవరపాడు గ్రామ దగ్గర ఉన్న జగన్నాథగట్టు సమీపంలోని ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులు, సిబ్బందికి 2024 సంవత్సరంకు గాను 5 రోజుల పాటు ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్ధేశ చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి, ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్ , నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను.. వేగవంతం చేయాలి..!

- గడువులోపు మ్యూటేషన్స్ పరిష్కరించాలి..
- అధికారులే లేఔట్‌లు వేయకుండ తగిన చర్యలు చేపట్టాలి..
- జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా




**పత్తికొండ,నవంబరు 22,ప్రభాతవార్త** అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, డిసెంబరు 31లోపు చేయాల్సిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని గోపాల్‌ప్లాజాలో పత్తికొండ డివిజన్ రెవెన్యూ ఆఫీసర్స్,ఇతర శాఖలకు సంబంధించిన డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. రెవెన్యూ,పిజిఆర్ఆర్ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్యం, విద్య తదితర శాఖలకు సంబంధిం చిన అంశాలపై కలెక్టర్ జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులతో లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టుకేసులకు సంబంధించి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పోర్టల్‌ను ప్రతిఒక్కరు రోజుకి 3 నుండి 4సార్లు లాగిన్ అయి చెక్ చేసుకుంటూ ఉండాలన్నారు. రీసర్వేకి సంబంధించి గ్రామసభలు ద్వారా పత్తికొండ డివిజన్‌లో 5,389వరకు పిటిషన్‌లు వచ్చాయన్నారు. వీటిని ఎస్ఓపి ప్రకారం డిసెంబరు 31లోపు పరిష్కరించా లన్నారు. తహశీల్దార్లు గ్రామాల వారిగ షెడ్యూల్ రూపొందించుకుని ఒకరోజు ముందు నోటీసులు ఇచ్చి గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్ కేసులు ఉంటే దగ్గర ఉండి వారితో దరఖాస్తు పెట్టించి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి ఖరీఫ్‌లో ఈకెవైసి 96శాతం మాత్రమే చేశారని మిగిలిన రైతులు ఈకెవైసి ఎందుకు చేసుకోవడం లేదని వెరిఫై చేయాలని జిల్లా వ్యవసాయాధికారిని ఆదేశించారు. పత్తి కొండలో పండ్లతోటలను పెంచాలంటే రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ,సహకారాలు అందించాలని కలెక్టర్ మండల వ్యవసాయ అధికారులను ఆరాతీశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్,జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్క విద్యార్థికి అపార్ నమోదు చేయాలి

**– సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని,నవంబరు 22, ప్రభాతవార్త** ప్రతిఒక్క విద్యార్థికి అపార్ నమోదు చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నెహ్రూమెమోరియల్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన అపార్ నమోదు కేంద్రం మరియు యూనియన్ బ్యాంక్ నందు ఉన్న ఆధార్ నమోదు కేంద్రాన్ని తహశీల్దార్,ఎంఈఓలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అపార్ నమోదు చేయటంలో ఎటువంటి పొరపాట్లు లేకుండ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఆదోని మండలంలో రిజెక్షన్(ఫెయిల్) 7,014 ఉన్నాయన్నారు. రిజెక్షన్‌లో పేరు,వయసు,జెండర్ తప్పులు ఉన్న వాటిని ఉపాధ్యాయులు మరియు గ్రామంలో ఉండే పంచాయతీ కార్యదర్శి నివృత్తి చేసుకుని సరిచేయాలన్నారు. ఆధార్ అప్‌డేషన్ సంబంధించి ముందుగా స్కూల్‌ను మ్యాపింగ్ చేసుకుని ఆధార్ అప్‌డేషన్ చేసుకోవాలన్నారు. ప్రతిఒక్క విద్యార్థికి అపార్ నమోదు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు.



## ఎన్డీయే ప్రభుత్వ ఏకాభిప్రాయంతోనే.. కర్నూలులో హైకోర్టు బెంచ్

**– మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, నవంబర్ 22, ప్రభాతవార్తః** ఎన్డీయే ప్రభుత్వ ఏకాభిప్రాయంతోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నారని రాయలసీమ హక్కుల ఐక్యవేదిక అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. సమైక్యాంధ్ర కోసం రాయలసీమ హక్కుల ఐక్యవేదిక మొదలు పెట్టామన్నారు. రాయలసీమ హక్కుల వేదిక మొదలుపెట్టి 20 సంవత్సరాలు పూర్తిందన్నారు. రాయలసీమ హక్కుల కోసం పోరాడింది రాయలసీమ హక్కుల ఐక్యవేదిక అన్నారు. తెలంగాణ కన్నా వెనకబడిన ప్రాంతం రాయలసీమ ప్రాంతం అన్నారు. బాబు చెప్పిందే తడువుగా అన్నిపనులు ప్రధాని నరేంద్ర మోధీ చేస్తున్నారు. ఇక్కడ ఉన్న కార్యాలయాలు తరలిపోతున్నాయని పుకార్లు పుట్టించారు. జగన్ హయాంలో అన్ని మాయ చేశారు. టీజీ భరత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక హైకోర్టు బెంచ్ కోసం కృషిచేశారు. చంద్రబాబు ఉంటే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారని టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. ఏపీకి ఉండే వనరులు ఎక్కడ లేవు. ఆంధ్రప్రదేశ్‌కు చాల పోర్టులు వస్తున్నాయి. చంద్రబాబు చేసిన పనుల వల్లే తెలంగాణ అభివృద్ధి చెందింది. భవిష్యత్తులో తెలంగాణ కన్న మనకున్న వనరులతో ఎంతో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని టీజీ వెంకటేష్ అన్నారు.



## దొడ్డన్నం.. నీళ్ల కూర..!

- అన్నం తినలేక ఇంటి వద్ద నుండే లంచ్ బాక్స్‌లు
- మెనూ ప్రకారం అందని మధ్యాహ్న భోజనం
- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న.. మధ్యాహ్న భోజన నిర్వాహకులు







**ఆలూరు రూరల్, నవంబర్22, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా తయారైంది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డించే తీరు చూస్తుంటే ముక్కున వేలేసుకోవాల్సిందే. విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం దొడ్డుగా ఉండడం, కూర మెత్తగా నీళ్లచారను తలపిస్తుండడం గమనార్హం. విద్యార్థులు మధ్యాహ్న సమయంలో ఎంత ఆకలిగా అన్నం తినేందుకు వెళితే తీరా అన్నంలో వడ్డించే కూరలు, అనాన్ని చూస్తే సగం ఆకలి అక్కడే చస్తుందని అన్నం మొత్తం ముద్దలు ముద్దలుగా దొడ్డుగా ఉండడంతో అన్నం ముద్ద గొంతులోకి దిగడంలేదని విద్యార్థులు వాపోతున్నారు. అంతే కాకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాల్సిన కూరల విషయంలో మాత్రం చెప్పాల్సిన అవసరంలేదు. ఆ రోజు మార్కెట్‌లో ఏ కూరగాయ చౌకగా ఉంటుందో చూసి వాటితోపాటు ఆకుకూరలు కలిపి ఒక పులుసులాగా తయారుచేసి పులుసు పేరుతో నీళ్ల కూరను వడ్డిస్తు వస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. గురువారం ఆలూరులో కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రభాతవార్త పరిశీలించగా అన్నం మొత్తం దొడ్డుగా, ముద్దలు ముద్దలుగా ఉండడం, బెండకాయ కూర మొత్తం నీళ్లను తలపించడాన్ని స్వయంగా పరిశీలించడం జరిగింది. ఇదేంటని మధ్యాహ్న భోజన నిర్వాహకులను ప్రశ్నిస్తే ప్రభుత్వం బియ్యాన్ని అలాగే సప్లయ్ చేస్తుందని బియ్యాన్ని నాలుగైదు సార్లు కడిగిన కూడా ఎక్కువసేపు ఉడికిస్తే ముద్ద ముద్దగా తయారవుతుందని తక్కువగా ఉడికిస్తే బియ్యం బియ్యంగా ఉంటుందని ఆ రైస్‌ను ఎలా వండాలో మాకే అర్థంకావడం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. అంతే కాదు ఇక్కడ మెనూ చార్ట్‌లేదని ప్రశ్నిస్తే తమకు ఇంకా ఇవ్వలేదంటూ సమాధానం చెప్పడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకం లక్ష్యం నీరు కారుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తిలేదు.

**తినలేక ఇంటి వద్ద నుండే భోజనం : వీరేష్**

పాఠశాలలో పెట్టే భోజనం తినలేక ఇంటి వద్ద నుండే విద్యార్థులు భోజనం తెచ్చుకోవడం విశేషం. ఇంటి వద్ద నుండే లంచ్ బాక్స్‌లు తెచ్చుకుని తింటున్న విద్యార్థులను ప్రశ్నిస్తే ఇక్కడ పెట్టే భోజనం ఏమాత్రం బాగుండడంలేదని తేల్చి చెబుతున్నారు. ఆ అన్నం తింటే తమకు జీర్ణం కావడంలేదని కడుపులో ఇబ్బందికరంగా ఉంటుందని దాని ద్వారా మోషన్ కూడా అవుతుందని విద్యార్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి భోజనం తీరును పరిశీలించి మెరుగైన భోజనం వడ్డించే విధంగా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

## కన్న తండ్రిపై.. కర్కషంగా కర్రలతో దాడి

**- కంట్లోకారం కొట్టి కట్టెలతో దాడి చేసి కాళ్లు విరగకొట్టిన వైనం**



**గోనెగండ్ల నవంబరు 22 ప్రభాతవార్త** కన్నతండ్రి అన్న కనికరంలేకుండా కంట్లో కారం చల్లి కర్రలతో దాడి చేసి రెండు కాళ్లు విరగకొట్టిన సంఘటన గోనెగండ్లలో జరిగింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన నేసే మంతరాజుకు భార్య ఆదిలక్ష్మి,నీలకంఠ,జగదీష్ అనే ఇద్దరు కుమారులు,ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.వీరు కిరాణం షాప్ పెట్టు కోని జీవనం కొనసాగిస్తున్నారు.గత ఐదేళ్ల క్రితం పెద్ద కుమార్తెకు పెళ్లి చేశారు.ఇక ఇద్దరు కుమారులకు,ఒక కుమార్తెకు పెళ్లిళ్లు చేయాల్సి ఉంది.గత కొంతకాలంగా కుటుంబసభ్యుల మధ్య తగాదాలు ఉన్నాయి.శుక్రవారం ఇద్దరు కుమారులు మాకు పెళ్లి ఎప్పుడు చేస్తావు ఆస్థి ఎప్పుడు పంచుతావని గొడవకు దిగారు.ఇంట్లోని మిగతవారు కూడా ఇద్దరి కొడుకులకు వంత పాడారు.ఇంటికి వాకిళ్లు వేసి ఇక రెచ్చిపోయిన కుమారులు నీలకంఠ,జగదీష్‌లు దారుణంగా తండ్రి మంతరాజు కంట్లో కారం చల్లి కట్టెలతో కిరాతకంగా దాడి చేసి రెండు కాళ్లను విరగ గొట్టారు.రెండుకాళ్లు విరిగిన రాజు రక్తపు మడుగులో కొట్టిమిట్టాడుతూ అరవడంతో ఆరుపులకు బయట ఉన్న స్థానికులు గమనించి ఇంట్లో ఏమి జరుగుతుందని గమనించారు.తండ్రిని కర్రలతో తీవ్రంగా కొడుతుండడాన్ని గమనించిన స్థానికులు తలుపులు బద్దలు కొట్టి రక్తపు మడుగులో పడి ఉన్న మంతరాజు ను బయటకు తీసుకువచ్చి స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు.తీవ్రరక్తస్రావం కావడం పల్స్‌రేట్ తగ్గుతుండటంతో మెరుగైన వైద్యసేవల కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలంను చేరుకొని దాడికి పాల్పడిన కొడుకులు నీలకంఠ, జగదీష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని సీఐ గంగాధర్ తెలిపారు.

## కొనసాగుతున్న ఎంపీ బైరెడ్డి శబరి అమెరికా పర్యటన



**నంద్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు లోక్ సభ టిడిపి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి అమెరికా పర్యటన కొనసాగుతుంది. అగ్రరాజ్యం అమెరికా దేశం న్యూయార్కు నగరంలో ఈనెల 18 నుంచి 22వ తేది వరకు 79వ యూనైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ (యునెస్కో) సమావేశాలు జరుగుతున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు హెచ్ ఇ ఫిలెమోన్ యాంగ్‌తో పాటు నమీబియా శాశ్వత ప్రతినిధి నెవిల్లే మెల్విన్ గెర్డ ఐక్యరాజ్య సమితి డిప్యూటి సెక్రెటరీ జనరల్ అమీనా మొహమ్మద్‌ల తోపాటు ప్రపంచ దేశాల ప్రతినిధులు ఐక్యరాజ్యసమితి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. అలాగే యునైటెడ్ నేషనల్ అఫ్ ఫైనాన్స్ చైర్మన్ అబ్దుల్లా బాబర్ బాంగ్ ఉగ్రవాద నిరోధక యున్ అండర్ సెక్రెటరీ జనరల్ వ్లదిమీర్ వొడోన్కోప్ జర్మన్ రాయబారి అంట్లజ్ లీండర్స్‌లతో భారత ప్రతినిధిగా ఎంపీ డా.బైరెడ్డి శబరి సమావేశమయ్యారు.

## ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం.. రూ.5 లక్షలు అస్తినష్టం



**బండిఆత్మకూరు, నవంబర్ 22, ప్రభాతవార్తః** మండలంలోని జిసి పాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం అయి బంగారం, నగదు అగ్నికి అహుతి అయిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసింది. బాధితురాలు సమీర తెలిపిన వివరాల మేరకు ఉదయం వంట చేసుకునే సమయంలో సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా ఇంట్లో మంటలు వ్యాపించాయని భయంతో ఇంటి బయటకు పరుగులు తీసి పెద్దగా కేకలు వేయడంతో ఇంటిపక్కనున్నవారు ఇంట్లో వున్న గ్యాస్ సిలిండర్‌ను బయటకు తీశారని మంటలను అర్పిందేకు ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాలేదని దీంతో పూర్తిగా ఇండ్లు కాలిపోయిందని తెలిపారు దీంతో ఇంట్లో ఉన్న 5 తులాల బంగారు, రూ.50 వేల నగదు నిత్యావసర సరకులు బియ్యం, వంటసామాగ్రి, బీరువా, టివి పూర్తిగా దగ్ధం అయినట్లు తెలిపారు. కూలిపనిచేస్తు రోజు జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం తమను అదుకోవాలని వేడుకున్నారు. విషయం తెలుసుకున్న బండిఆత్మకూరు ఎమ్మార్వో దోని అల్‌ఫ్రేడ్ జిసిపాలెం గ్రామానికి చేరుకొని కాలిపోయిన పూరిగుడిసెను పరిశీలించారు. బాధితులను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఆకుమల్ల బాల ఆంజనేయుడు భార్య సమీర ప్రమాదవశాత్తు గుడిసె పూర్తిగా కాలిపోయిందన్నారు. రూ.5 లక్షలు అస్తినష్టం జరిగిందని ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో విఆర్వో ఈశ్వర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యావనశాఖ పంటలు.. రైతులకు అదృష్ట సిరులు..!

- : ఆత్మకూరు డివిజన్ పరిధిలో కొత్త పంటలకు రైతుల ఉత్సహాం
- : ఆయిల్ ప్లాంటేషన్‌లకు ఉచితంగా రైతులకు మొక్కలు పంపిణి
- : పసుపు, డ్రాగన్ ఫ్రూట్స్, కజ్జుర, తదితర పంటలపై రైతులకు సబ్సీడి

**ఉద్యావనశాఖ అధికారిణి కే.చందన**







**ఆత్మకూరు,నవంబర్21,ప్రభాతవార్త:** ఉద్యావనశాఖ పంటలతో రైతన్నలకు అదృష్ట సిరులు కురిపించే విదంగా ప్రభుత్వం కొత్తరకమైన పంటలు సాగు చేసుకునేందుకు సబ్సిడి వరలు కురిపిస్తుంది. ఆత్మకూరు ఉద్యావనశాఖ డివిజన్ పరిధిలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌లు ఏర్పాటు చేసుకునేందుకు రైతులు ముందుకు వస్తుండడంపై ఆశాఖ అధికారులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఉచితంగారైతులకు మొక్కలు పంపిణి చేసి కొత్త రకమైన పంటలు సాగు చేసుకునేందుకు అన్ని విదాలుగా అవకాశం కల్పిస్తున్న ఉద్యావనశాఖ అధికారుల పనితీరుపై ప్రత్యేక కథనం.. ఆత్మకూరు ఉద్యావనశాఖ డివిజన్ పరిధిలోని డ్రాగన్ ఫ్రూట్స్ ఆత్మకూరు మండలంలో ముష్టపల్లి, నల్లకాల్వ, పలు చోట్ల రైతులు ఉత్సహంగా పంటను సాగు చేస్తున్నవారికి సబ్సిడి అందించే విదంగా అధికారులు కృషి చేస్తున్నారు. మండల పరిధిలోని శ్రీపతిరావుపేటకు చెందిన సంజీవరెడ్డి 7ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పంటను సాగు చేసుకుంటున్నట్లు తెలసింది. ఎకరాకు 57మొక్కలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. 9.9 మొక్కలు దూరంలో నాటుకోవాలి. ఆడ, మగ మొక్కలు ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో అదికంగా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా నీళ్ల బోర్లు ఉన్న వారికే వర్తింప చేస్తుంది. నాలుగు సంవత్సరాల లోపు పంట చేతికి వచ్చే విదంగా ఉంటుందని తెలిపారు. 10 నుంచి 15టన్నులు ఆదాయం వస్తుంది. ప్రస్తుతం ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లతో అధికంగా ఒక టన్ను ధర మార్కెట్‌లో రూ.19వేల పలుకుతుందని వివరించారు. మద్య మద్యలో పంటకు అంతర్గత పంటలు వేసుకునేందుకు హెక్టరుకు రూ.11,500లు సబ్సిడి ఇస్తున్నారు. కంపెనీ కొనుగోలు చేస్తే ఒక రైతుకు రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌లు సాగు చేసుకునేందుకు ఖర్చు అవుతుంది. కొత్తరకమైన పంటలు నల్లమల అటవీ ప్రాంతంలో మొదటి సారిగా సాగు చేస్తుండడం విశేషం. డ్రాగన్ ఫ్రూట్స్ 4హెక్టారులలో సాగు చేస్తున్నారు. పసుపు 15 ఎకరాలలో, వీటితో పాటు మామిడి, మిరప తదితర ఉద్యావన పంటలు అధికంగా రైతులు మొగ్గ చూపుతున్నారు. ఉద్యావనశాఖ పంటల ద్వారా రైతులకు అదృష్టం వరించే విదంగా మూడు నుంచి 5 సంవత్సరాల లోపు చేతికి వచ్చేవిదంగా సబ్సిడి మొక్కలు అందిస్తున్నారు.

**ఆత్మకూరు ఉద్యావనశాఖ అధికారిణి కే.చందన ప్రభాతవార్తతో మాట్లాడుతూ..** ఉద్యావనశాఖ ఆద్వర్యంలో రైతులకు అన్ని విదాలుగా సబ్సిడిలు అందించే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు రైతులకు అందుబాటులో ఉంచి తప్పకుండా సబ్సిడి వినియోగించే విదంగా మొక్కలను అందిస్తున్నామని తెలిపారు. మామిడి, జామ, చీని, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్, నేరడు, చింత మొదలగు పంటలను సాగు చేసుకునేందుకు ఎకరాకు మామిడి 13,300, జామ 29,331, చీని 16004, దానిమ్మ 26,672, డ్రాగన్ ఫ్రూట్స్ 30,000, నేరడు 16,000, చింత 7,339పంటలకు ఎక్సపాన్షన్ పథకం ద్వారా సబ్సిడిలు అందిస్తామని తెలిపారు. వీటితో పాటు పూలతోటల పెంపకం ద్వారా బంతి, చామంతి, గులాబి, మల్లె, లిలీ, వంటి తోటలకు సబ్సిడి రూ.16వేలు ఇస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత రైతుల ఫార్మ్ పాండ్‌లకు రూ.75వేలు, సామూహిక పార్మ్ పాండ్‌లకు రూ.20లక్షలు, ప్లాస్టిక్ మల్చింగ్ ద్వారా రూ.16వేలు, పండ్ల తోటల రైతులకు ప్యాక్‌హౌస్‌లను రూ.2క్షలు సబ్సిడి అందిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఉల్లిగోదాములు, ఉల్లి విత్తనాల యంత్రాలు, మిని ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేర్లు, తదతర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యావనశాఖ అధికారి చందన రైతులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల భరోసా కేంద్రాలను సంప్రదించి వారికి కావాల్సిన ఉద్యావన పంటలను సాగు చేసుకునేందుకు అధికారులను సంప్రదించాలని తెలియజేశారు.

## బెల్ట్‌షాప్‌లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



**ఆలూరు రూరల్, నవంబర్22, ప్రభాతవార్త:** మద్యం షాపుల నిర్వాహకులు బెల్ట్‌షాప్‌లకు మద్యం విక్రయించినా, కల్తీ మద్యం, కర్ణాటక మద్యం విక్రయించినా అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆలూరు సీఐ వెంకటచలపతి హెచ్చరించారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు నియోజకవర్గంలోని హోళగుంద, హలహర్వి, చిప్పగిరి, ఆలూరు మండలాల్లో వైన్‌షాప్‌లు నిర్వహిస్తున్న నిర్వాహకులతో సీఐ వెంకటచలపతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటచలపతి మాట్లాడుతూ మద్యం షాప్‌ల వారు బెల్ట్‌షాప్‌లకు మద్యం విక్రయించినట్లు తేలితే వారి పై మొదటిసారిగా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే రెండోసారి విక్రయించినట్లు తేలితే మద్యం షాప్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. అలాగే మద్యం షాప్‌ల వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మద్యం షాప్‌లకు నైట్‌వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలని అలాగే వైన్‌షాప్‌ల పక్కన సిట్టింగ్ లాంటివి ఏర్పాటు చేసుకోకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వైన్‌షాప్‌ల నిర్వాహకుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## లక్షదీపోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**– మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్**



**వెల్దుర్తి, నవంబర్22, ప్రభాతవార్త :** కార్తీక దామోదర లక్షదీపోత్సవాన్ని అందరు కలిసి విజయవంతం చేద్దామని మండల తెదేపా నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం కర్నూలు వారి ఆధ్వర్యంలో కార్తీక దామోదర మాసాన్ని పురస్కరించుకొని చేస్తున్న ఈ లక్షదీపోత్సవ కార్యక్రమం ఈనెల25న సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఉపముఖ్యమంత్రి కెఇ క్రిష్ణమూర్తి, మాజీ మంత్రి కెఇ ప్రభాకర్, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు హాజరవుతున్నారన్నారు. పూజ్యశ్రీ రూపేశ్వర చైతన్యదాస్‌చే దామోదర లీల ప్రవచనము ఇస్కాన్ తిరుపతి వారిచే ఉంటుందన్నారు. అనంతరం భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశామన్నారు. మండలంలోని ప్రజలు, పార్టీశ్రేణులు కుటుంబసమేతంగా హాజరై ఈ మహాకార్యంలో పాల్గొని ఆశీర్వచనాలు పొందాలని ఆయన కోరారు.

## 26న మండల సర్వసభ్య సమావేశం

**దేవనకొండ, నవంబరు 22, ప్రభాతవార్త**

ఈ నెల 26వ తేదీన స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గౌరీదేవి శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు. సర్వసభ్య సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయం, గృహనిర్మాణం, ప్రాథమిక విద్య, ఉపాధి హామీ పథకం, పారిశుద్ధ్యం, వెలుగు, ప్రజారోగ్యం, పశుపోషణ, స్త్రీ, శిశు సంక్షేమం, మార్కెట్‌యార్డు, రెవెన్యూ శాఖ మరియు పౌరసరఫరాలు, పంచాయతీరాజ్‌లపై చర్చిస్తున్నట్లు తెలియజేశారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు అందరు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## మద్యం బెల్ట్‌షాప్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు

**గోనెగండ్ల నవంబరు 22 ప్రభాతవార్త**



మద్యం బెల్ట్‌షాపులు నిర్వహిస్తే నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని సీఐ గంగాధర్ తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలో మూడు మద్యం షాపులు ఉన్నాయని ఈమద్యం షాపులకు అనుబంధంగా కానీ మరేవిధంగా కానీ మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా సరే మద్యం బెల్ట్‌షాపు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో ఏదేని మద్యం బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు గాని ఎక్స్‌యిజ్ డీపార్టుమెంట్‌కు కాని తెలియజేయాలని అలా తెలియజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు, మద్యం దుఖానాలలో ఎంఆర్‌పీ ధరలకే అమ్మకాలు జరపాలని అట్లా కాకుండా ఎక్కువ ధరలకు అమ్మితే కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## ప్లాస్టిక్ భూతాన్ని బనగానపల్లె నుండి తరిమికొట్టేందుకు అందరు సంసిద్ధం కావాలి

**– బీసీ ఇందిరారెడ్డి**




**బనగానపల్లెరూరల్, నవంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు అందరు సంసిద్ధం కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఐటీఐ మరియు వాసవి పాలిటెక్నిక్ కళాశాల నందు టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థులకు ప్లాస్టిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ ఇందిరారెడ్డి హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే టంగుటూరి శీనయ్యతో పాటు కళాశాల యాజమాన్యం పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ సకల మానవళి మనుగడకు వినాశకారిగా మారిన ప్లాస్టిక్ మహమ్మారిని పూర్తిస్థాయిలో అంతంచేసి భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతోనే నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలియజేశారు. రానున్న సంక్రాంతిలోగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి బనగానపల్లెను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే వివిధ వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలతో ప్లాస్టిక్ నిషేధం పై పలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలోని స్థానిక పెండేకంటి వెంకటసుబ్బయ్య ఐటీఐ మరియు వాసవి పాలిటెక్నిక్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లు, గ్లాస్‌లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులతో పర్యావరణానికే కాకుండా మన ఆరోగ్యానికి కలుగుతున్న అనర్థాలను వారికి వివరించారు. ప్లాస్టిక్ బదులుగా పేపర్, జ్యూట్, క్లాత్ బ్యాగ్‌లను వాడాలని విద్యార్థులకు సూచించారు. ఇంతేకాకుండా ప్లాస్టిక్ వల్ల సంభవించే ప్రమాదాలను నిరక్ష్యరాసులైన వారి తల్లిదండ్రులకు వివరించి వాటిని అరికట్టాలన్నారు. అలాగే ఇతరులకు కూడా ప్లాస్టిక్ వల్ల సంభవించే ప్రమాదాన్ని తెలియజేసి చైతన్యపరిచి పిలుపునిచ్చారు. విద్యార్థులు అనుకుంటే సాధ్యంకానిది ఏమిలేదని ఈ ప్లాస్టిక్ నివారణ పట్ల తమకు సహకరించాలని ఆమె విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి శీనయ్య, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



**కొత్తపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఉపాధి పనులు కల్పించలేదని ఉద్యోగులకు హార్టికల్చర్ పనులు కల్పించారన్న ఆరోపణతో ముసలిమడుగు ఫీల్డ్ అసిస్టెంట్ దాసుపై శుక్రవారం ఆత్మకూరు క్లస్టర్ ఏపీడీ అన్వరా బేగం, ఏపీఓ హరికృష్ణ, గ్రామ సర్పంచ్ జమిలాబిలతో కలిసి విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-24 ఉపాధి హామి పథకం దాని అనుబంధశాఖల పనులపై జూలై 23న 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక బహిరంగంగా ఎంపీడిఓ కార్యాలయం నందు జరిగిందన్నారు. అందులో ముసలిమడుగు ఫీల్డ్ అసిస్టెంట్ దాసు కొంత మందికే పని కల్పించడం గ్రామ వాలంటీర్ల తమకు నచ్చిన వారికి పని కల్పించి మిగిలినవారికి పనికల్పించకపోవడం వంటి విషయాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 65 మంది రైతులు హార్టికల్చర్ ద్వారా సాగుచేసినమొక్కలు చిన్నగా ఉన్నాయని సామాజిక తనిఖీ సిబ్బంది తనిఖీలుచేసినట్లు ఉన్నతాధికారులు విచారణ చేయాలని ఆదేశించారు. అందువల్ల విచారణ చేశామని నివేదికలు ఉన్నతాధికారులకు పంపుతామని తరువాత వారి ఆదేశాలతో చర్యలు తీసుకుంటామన్నారు.

## బాల్య వివహాలను అరికడద్దాం

**– చదువుతో భవిష్యత్ తీర్చిదిద్దుదాం**



**ఆత్మకూరు, నవంబర్22, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు అరికట్టి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే విదంగా కళాశాల అధ్యాపకులు ముందుండాలని ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘురామ ఆచారి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థినీయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలకు వికాసం సర్వతా ముఖాభి వృద్ధి కొరకు పాటుపడుతామని అన్నారు. బాలికల శరారీక, మానశిక ఆరోగ్యం కోసం కిసోరి వికాసం వాసోత్సవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 7వతేది గుంటూరులో ప్రారంభించడం జరిగిందని అన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి అధ్యక్షతనంలో విద్యా, వైద్య, ఆరోగ్యశాఖలతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అద్యక్షతనంలో జరిగిన కార్యక్రమంలో కళాశాలలో బాలికలకు పౌష్టికాహారం విద్యా, పలు ప్రాముఖ్యతపై వివరించారు. చదువుతో పాటు సహజయోగం నేటి మహయోగమనే కార్యక్రమంతో సూచించిన్నట్లు తెలిపారు. విద్యార్థులకు ద్యానంతో శరీరకంగా మానశికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు సాంబశివుడు, నాగలక్ష్మి, విద్యార్థీనీ, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

## సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**బనగానపల్లె, నవంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని వెలుగు కార్యాలయం పొదుపు భవనం నందు మండల సమాఖ్య సమీక్ష సమావేశం ఏపీఎం డాక్టర్ అడ్డాకుల శ్రీనివాసుల ఆధ్వర్యంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో రమణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలు సకాలంలో సద్వినియోగపరుచుకోవాలన్నారు. అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్ రవికుమార్, వెంకటేష్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఎన్‌పీసీఎల్ లింక్ గురించి పొదుపు మహిళలకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. శ్రీనిధి మేనేజర్స్ అరుణ్ కుమార్‌రెడ్డి, చంద్రికలు శ్రీనిధి గురించి రివ్యూ చేశారు. సీఐఎఫ్ ఉన్నతి బ్యాంకు లింకేజీ వీపీఆర్‌పీ సర్వే, ఒన్‌డీసీ ఉమెన్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్ జెండర్ ఎస్‌హెచ్‌జీ ఇన్‌కమ్ కిశోర బాలికల వికాసం, కొన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలిపారు. 83గ్రామ సంఘాల నుండి వచ్చిన వీవోఏఎస్ వారితో రికవరీ గురించి రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు, ఎంఎస్ లీడర్లు, అకౌంటెంట్ గ్రామ సంఘం లీడర్లు, జాబ్స్, మహిళా రైతు గ్రూపుల యొక్క యాంకర్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం



**కొత్తపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం నందు శనివారం ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బోర్రబోయిన లక్ష్మీదేవి, బోర్రబోయిన మోహన్ యాదవ్‌లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిరామ్ మెడికల్ కళాశాల జనరల్ హాస్పిటల్ వారు నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్యశిబిరంలో ఈసీజీ, గుండెకు సంబంధించిన పరీక్షలు జరుపుతారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి 2 గంట వరకు నిర్వహించే ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల పరిదిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## బండలాగుడు పోటీలు ప్రారంభం



**చాగలమర్రి, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామ సమీపంలో వెలిసిన అంబాపురం అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పులి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలపండ్ల జిల్లాస్థాయి బండలాగుడు పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈపోటీలను రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రంబిడి అధినేత ముల్లా షబ్బీర్ అహమ్మద్ ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 13 జతల వృషభాలు పాల్గొన్నాయన్నారు. ఈపోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.40 వేలు చక్రంబిడి అధినేత ముల్లా షబ్బీర అహమ్మద్, రెండవ బహుమతి రూ.25 వేలు శెట్టివీడు పరమేశ్వర్‌రెడ్డి, మూడవ బహుమతి రూ.15 వేలు మహమ్మద్ రఫీ చాగలమర్రి, నాల్గవ బహుమతి రూ.10 వేలు మూడురాళ్ళపల్లె రామకృష్ణ, ఐదవ బహుమతి రూ.5 వేలు మహబూబ్ శెట్టివీడు అందజేస్తారన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు చంటి నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, రామలక్ష్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కె నరసింహారెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే బీసీల అభివృద్ధి

**చాగలమర్రి, నవంబర్ 22, ప్రభాతవార్త:** బీసీలకు అన్నివిధాలుగా అభివృద్ధిచెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని నూర్ బాషా దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక దూదేకుల సంక్షేమ సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, నూర్ బాషా కార్పొరేషన్లకు రూ.100 కోట్లు విడుదల చేసి బీసీలందరికి న్యాయం చేస్తున్నారన్నారు. గతంలో కూడ అన్ని కార్పొరేషన్లకు నిధులు విడుదల చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ అభివృద్ధి చెందుతుందని బీసీలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానన్నారు. ఈసమావేశంలో సంఘం సభ్యులు పీరయ్య, లాల్ బాషా, ఇమామ్ బాషా, సుబ్బరాయుడు, ఫక్రుద్దీన్, సమ్మద్, లాలు తదితరులు పాల్గొన్నారు.

## సత్వర చికిత్సతో ప్రాణాపాయం నుండి కాపాడవచ్చు



**నంద్యాల టెక్కె, 22 నవంబరు, ప్రభాతవార్త:** గుండెపోటు వచ్చిన వారికి సత్వర చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి కాపాడవచ్చని హృద్రోగ నిపుణులు డా.గురుప్రకాష్ సూచించారు. నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన యశోదా హాస్పిటల్ సహకారంతో నంద్యాల పట్టణంలోని మధుమణి సమావేశ భవనంలో శుక్రవారం నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డా.మధుసూదన్‌రావు అధ్యక్షతన, కార్యదర్శి డా.పనిల్‌కుమార్ నిర్వహణలో జరిగిన సదస్సును ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ ప్రారంభించారు. సదస్సులో యశోద హాస్పిటల్ సీనియర్ క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులు డా.శ్రీకాంత్ మాట్లాడుతూ క్యాన్సర్‌కు రోబోటిక్ శస్త్రచికిత్సతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, ఆస్పత్రిలో ఉండే సమయం తగ్గుతుందని వివరించారు. హృద్రోగ నిపుణులు డా.గురుప్రకాష్ మాట్లాడుతూ శరీరానికి వ్యాయామం, మితాహారం, దురాలవాట్లకు దూరంగా ఉండడం ద్వారా గుండెపోటు రాకుండా చూసుకోవచ్చన్నారు. ఛాతిలో నొప్పి, నొప్పి మెడ, చేతులకు పాకినట్లు ఉండడం, ఒళ్లంతా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్ని సంప్రదించి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించవచ్చన్నారు. ఈ సదస్సులో నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డా.సహదేవుడు, డా.వసుధరాణి, యశోద ఆస్పత్రి ఫిజిషియన్ డా.నవీన్‌రెడ్డి, మేనేజర్ పరమేష్, ప్రతినిధి అక్బర్‌తోపాటు వైద్యులు పాల్గొన్నారు.

## రవ్వలకొండ పై 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**బనగానపల్లె, నవంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ పై వెలసిన శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నడియాడి కాలజ్ఞానం రచించిన రవ్వలకొండ క్షేత్రంలో కీ.శే.కాటసాని శివారెడ్డి మనువడు, వ్యవస్థాపకులు, గుండ్లశింగవరం సర్పంచ్ కాటసాని రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిత్యాన్నదాన సత్రం ప్రాంగణంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నిత్యాన్నదాన కమిటీ సభ్యులు ఎస్.టి.నాగరాజు వర్మ, ఎస్.వి.చైతన్య వెంకటేశ్వర్లు, రాయల్ కూల్‌డ్రింక్ సుబ్బరాయుడు, వెంకటరామిరెడ్డి, సందీప్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్రం చెన్నైకు చెందిన ముమ్మడివరం బాలయోగి భక్తమండలి వారు ప్రతి ఏడాదిలాగే శ్రీ బ్రహ్మంగారి మీద భక్తివిశ్వాసాలతో సొంత ఖర్చుతో నూతన సంవత్సర క్యాలెండర్లను ముంద్రించి నిత్యాన్నదాన సత్రం కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు ఇచ్చిన బ్రహ్మంగారి ముఖచిత్రంతో ఉన్న నూతన క్యాలెండర్లను క్షేత్రానికి వచ్చే భక్తులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలయోగి భక్త మండలి ఆర్.కృష్ణమూర్తి, జి.సుబ్రహ్మణ్యం, వివేక్ ఆనంద్, జి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దృడత్వం మానసిక వికాసము కొరకు వీక్లి డ్రిల్

**నంద్యాల, నవంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి**



పోలీసుల శారీరక దృడత్వం కొరకు ప్రతి శుక్రవారము వీక్లి డ్రిల్ నిర్వహించే కార్యక్రమం ఏర్పాటు చేశామని జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా చెప్పారు. శుక్రవారము నంద్యాల ఫెరెడే గ్రౌండులో యస్‌పి ఆదేశాల మేరకు నంద్యాల పట్టనంలోని జిలా పోలీసు కార్యాలయం ఎదురుగా ఉన్న మైదానమునందుకు నంద్యాల సబ్‌డివిజనల్ పోలీసుఅదికారి మరిము వారి సిబ్బందితో వఅక్లి పోలీస్ పేరేడెడ్రిల్ కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా పోలీసు అదికారులుమాట్లాడుతూ ప్రతి శుక్రవారముఈ వీకిల పోలీస్ పెరెడె డ్రిల్ కార్యక్రమం నిర్వహించడముజరుగుతుందనితప్పకనిసరిగా సాయుద బలగాల సిబ్బంది ,సివిల పోలీసులు అందరూ హాజరు కావాలని తెలిపారు. పెరేడె డ్రిల చేయడము ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక వికాసముకలుగుతుందని చెప్పారు. ప్రతి శుక్రవారము పోలీస్ డ్రిల్ మాత్రమే కాకుండా యోగ ఫిజికల్ ట్రెనింగ్ మొదలగునవి నిర్వహించడము జరుగుతుందన్నారు. వివిద రకాల పోలీసు డ్యూటిలలో ఉన్న అద్రూ ఒకే చోట కలవడము ద్వారా సమస్యలు అదికారులకు తెలియజేయడము మరియు ఈ పెరెడె డ్రిల్ కార్యక్రమం ఒక రీఫ్రెష్ కోర్సులా సిబ్బందికి ఉపయోగవడుతుందని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ యస్‌పి చంద్రబాబు, నంద్యాల సబ్‌డివిజనల్ డియస్‌పి శ్రీనివాసరెడ్డి సాయుద బలగాల సిబ్బంది సివిల పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలకు హత్తిబెలగల్ విద్యార్థులు ఎంపిక



**ఆలూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** ఈ నెల 21న కర్నూలులో జరిగే సెపక్‌తక్రా ఎంపిక పోటీల్లో అండర్-14విభాగంలో హత్తిబెలగల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలుర విభాగంలో కె వరుణ్‌కుమార్ 9వ తరగతి, పి మౌలాహుస్సేన్‌లు ఎంపికయ్యారు. నంద్యాల జిల్లాలో ఈ నెల 26,27వ తేదీల్లో నందికోట్కూరులో జరిగే రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్నబాబులు తెలిపారు.

## నాటుసారా విక్రయించే వారిపై బైండోవర్ కేసులు నమోదు



**నందికొట్కూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటుసారా, అక్రమ మద్యం అమ్మకాలు చేసిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లుగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం నాటుసారా, మద్యం కేసులు నమోదు అయిన వ్యక్తులను తదుపరి నేరాలు చేయకుండా వారిని తహసిల్దార్ బి.శ్రీనువాసులు ఎదుట హాజరుపరచగా వారిపై బైండోవర్ కేసు నమోదు అయింది. సంవత్సరం లోపు నాటుసారా తయారు చేసిన, మద్యం అమ్మిన రూ.లక్ష జరిమానా విధిస్తానని తహసిల్దార్ హెచ్చరించారు. గత వారం రోజులుగా 16 మందిని తహసిల్దార్ వద్ద హాజరు పరిచినట్లుగా సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జప్రుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక వనభోజనానికి బెస్త సోదరులు తరలిరావాలి

**:- బెస్త గోవిందరాజులు**



**ఆలూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** బెస్త సోదరులందరు కార్తీక వనభోజనానికి తరలిరావాలని బెస్త గోవిందరాజులు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సంప్రదాయ బెస్త తెలుగు మచ్చకార గంగాపుత్ర కుల సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 24న ఆదివారం ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు రోడ్డు ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర ఎస్ఆర్ ఫ్యాక్టర్ వెనుక కార్తీక వన భోజన మహోత్సవం మరియు ఉచిత వివాహ పరిచయ వేదిక మహోత్సవ కార్యక్రమం జరుగునని తెలిపారు. కావున వనభోజన మహోత్సవానికి కులబంధువులందరు వచ్చి మనకు తెలియని విషయాలు తెలుసుకోవాలన్నారు.

## బురుజులలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ



**మద్దికెర, నవంబరు 22, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ రాగిణి, డాక్టర్ శ్రీలక్ష్మిల ఆదేశానుసారం జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ 3.0కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం అనే నినాదంతో హెల్త్ ఎద్యుకేటర్ అక్బర్ భాషా క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యమని ముందస్తు పరీక్ష ద్వారా క్యాన్సర్ నుండి కాపాడుకోవచ్చని క్షేత్రస్థాయిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ ప్రొవైడర్లు మరియు హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి 18సం॥లు నిండిన ప్రతిఒక్కరికి ఇంటి వద్దనే క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి బెస్ట్‌క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్‌లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బురుజుల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ ప్రొవైడర్ గీతాంజలి, సచివాలయపు కార్యదర్శి సరస్వతీ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కలిగించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం

**మంత్రాలయం, నవంబర్ 22, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సిఐ పుల్లెం రామాంజులు, ఎస్ఐ మాల్యా పరమేష్ నాయక్ ఇతర పోలీస్ సిబ్బందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేశారు. బిపి, షుగర్, వైరల్‌ఫీవర్ తదితర వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## రాయలసీమ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం..!

**:- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం**

**:- టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు ఏసేపు**

**పెద్దకడుబూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** రాయలసీమ అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకై అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయమని ఇందుకు సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు బొగ్గుల ఏసేపు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమను పట్టించుకోలేదని మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారు తప్ప ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. సిఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే రాయలసీమకు అనేక పరిశ్రమలు తీసుకురావడం జరిగిందన్నారు. వచ్చే నాలుగేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కృషి చేస్తారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం ద్వారా కర్నూలు అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఫర్టిలైజర్స్ దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు



**నందికొట్కూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీలక్ష్మినరసింహ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్, బాలాజీ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలపై విజిలెన్స్ అధికారి విశ్వనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సంధర్భంగా వారు స్టాక్ రిజిష్టర్లను, బిల్లులను, స్టాక్ నిల్వలను తనిఖీ చేశారు. రికార్డులలో స్టాక్ రిజిస్టర్ లో స్టాకులు పూర్తిగా అప్డేట్ చేయనందున రూ.8.2 లక్షల ఎరువులను, మరియు రూ.4.88 లక్షలు ఫెస్టిసైడ్స్ స్టాక్నఉ తాత్కాలికంగా అమ్మకాలు నిలిపి వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి.షేక్షావలి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గం కాపాడుకోవడానికి ఏకైక మార్గం వేదావతి నిర్మాణం..!

**:- ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి**

**ఆలూరు, నవంబరు 22, ప్రభాతవార్త**



రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం కరువు, కాటకాలు, వలసల నుండి ప్రజలు, రైతులను కాపాడుకోవడానికి ఏకైక మార్గం వేదావతి నిర్మాణమే శరణ్యమని ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడును కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు ప్రాంత ప్రజల జీవనాడి వేదావతి ప్రాజెక్టును నిర్మించాలని మూడు దశాబ్దాలుగా రైతులు, ప్రజలు పోరాడుతూ పాలకులు, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తున్నారన్నారు. 2018లో జిల్లాలోని కోడుమూరులో వేదావతి ప్రాజెక్టును వర్చువల్‌గా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించి 2019జనవరి 29న జిఓ ఆర్‌టి నెం.77 ద్వారా రూ.1.942కోట్లతో వేదావతి ప్రాజెక్టు నిర్మించేందుకు అనుమతులు వచ్చాయని వైసిపి అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండర్ అంటూ నిధులను, 8 టిఎంసిల నీరు నిలుపుదలను కుదించి రూ.1600కోట్లతో 3.5టిఎంసిలకు మార్పు చేయగా మెఘ కంపెనీ పనులు చేపట్టగా అర్థాంతరంగా నిధులను వైసిపి ప్రభుత్వం మరల్చడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. వేదావతి రిజర్వాయర్ పూర్తి చేసేవరకు ప్రజలు, రైతులను, కలిసొచ్చే పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకుని పోరాడుతామని తెలిపారు.

## త్వరితగతిన అధార్ సీడింగ్ లింకేజీ పూర్తి చేయండి

**నందికొట్కూరుటౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే నగదు జమ అయ్యేందుకు సంబంధించిన ఎన్‌పిసిఐ అధార్ సీడింగ్ లింకేజీ, గ్రామాల్లో హౌస్ హోల్డింగ్ జియో ట్యాగింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని నందికొట్కూరు ఎంపీడిఓ సుబ్రహ్మణ్యం శర్మ సచివాలయ సిబ్బందికి సూచించారు. మండలంలోని కొణిదేల, నాగటూరు, బిజినవేముల గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. కొణిదేల గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2024-25 ప్లానింగ్ ప్రాసెస్, జాబ్‌కార్డ్స్, వెరిఫికేషన్ గురించి వివరాలు సేకరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు. పొటోరైటప్ : 22 ఎన్‌డికె 2 : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ

## శ్రీశైలం నియోజకవర్గంలో - 135 ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లపై అవగాహన

**ఆత్మకూరు, నవంబర్22, ప్రభాతవార్త:** ఎన్నికల జిల్లా అధికారి కలెక్టర్ రాజాకుమారి ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గం 135లో నేటి నుంచి ఆదివారం వరకు పోలింగ్ స్టేషన్‌లపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఓటర్లకు కల్పించే విదంగా చొరవ తీసుకుంటున్నామని ఆత్మకూరు మండల అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి, తహశీల్దార్ రత్నరాధిక అన్నారు. శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ల బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో కొత్తగా ఓటరు నమోదు చేసుకునే యువతి, యువకులకు ఫారమ్ -6, ఓటరు జాబితాపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఫారమ్ -7 సవరణ చేసుకోవచ్చన్నారు. ఓటరు కార్డు సవరణ కొరకు పారమ్ 8 అర్జీలు సంబంధించిన ఓటరు ఫిర్యాదులను బిఎల్ఓలు స్వీకరించాలని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంను విజయవంతం చేసే విదంగా బిఎల్ఓలు విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా ఓటరులకు అవగాహన కల్పించే విదంగా ముందుకు రావాలన్నారు. ఈ అవకాశం శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు ఓటరులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది, పాల్గోన్నారు.

# ప్రభుత్వ పథకాల నగదు జమ కోసం తపాలా శాఖలో ఖాతా తెరవండి : తపాలా శాఖ హెడ్ పోస్టుమాస్టర్

**నందికొట్కూరుటౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన ప్రజలకు అందించే నగదు జమ చేసుకునేందుకు ప్రజలు తపాలాశాఖలో ఐపిపిబి ఖాతా తెరవాలని, ఇలా చేస్తే ప్రభుత ం నుంచి వచ్చే నగదు నేరుగా వారి ఖాతాల్లో జమ అవుతుందని నందికొట్కూరు తాపాలాశాఖ హెడ్ పోస్టుమాస్టర్ ఖాజా మొహిద్దీన్ సూచించారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఖాజామొహిద్దీన్ మాట్లాడుతూ తపాలా శాఖలో కేవలం రూ.250లతో ఖాతా తెరవవచ్చని, ఈ ఖాతాకు ఎన్‌పిసిఐని కూడా లింక్ చేసుకోవచ్చన్నారు.



అధార్‌కార్డు, మొబైల్‌నెంబర్ ఉంటే ఖాతా సులభతరంగా తెరుచుకోవచ్చన్నారు. ఈ అవకాశం ఈనెల 25వ తేదీ వరకు ఉంటుందని, విద్యార్థులు కూడా ఈ అకౌంట్ ఓపెన్ చేసుకుని ఫోన్‌పే ద్వారా లావాదేవీలు కొనసాగించవచ్చన్నారు. ప్రజల సౌకర్యార్థం ఈ ఖాతాలు తెరుచుకునే వారి కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జీరో నుంచి ఎనిమిది సంవత్సరాల లోపల గల బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం పోస్టాఫీస్‌లో చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. తపాలా కార్యాలయంలో ఇది వరకు పిఎల్ఐ ఇన్సూరెన్స్ పథకం కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రైవేట్ ఉద్యోగులకు, అడ్వకేట్స్‌కు, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు కూడా ఈ పథకం పొందవచ్చనే అవకాశం నేడు కల్పించిందన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చే కొన్ని సంస్థలు ప్రజల అవసరాలను అసరాగా చేసుకుని మోసం చేసే అవకాశం ఉందని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి, మోసం అనే మాటకు తావు లేని తపాలాశాఖలో పొదుపు చేసుకుంటే ప్రజల సొమ్ముకు పూర్తి భద్రత ఉంటుందన్నారు. భవిష్యత్‌లో తపాలాశాఖలో ప్రజలకు మరిన్ని సేవలు అందే అవకాశం ఉందన్నారు.

# డ్వామా పిడిని కలిసిన జిల్లా టెక్నికల్ అసిస్టెంట్లు

**ఆదోని, నవంబరు 22, ప్రభాతవార్త**

డ్వామా కర్నూలు నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిడి పి వెంకట రమణయ్యను కర్నూలు జిల్లా సమితి తరుపున, టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ తరుపున అధ్యక్షులు తిరుమలేష్, ట్రెజరర్ బషీర్, సెక్రటరీలు వెంకటేశులు, మహేష్, ఆనంద్, కేశవ, మల్లికార్జున తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టెక్నికల్ అసిస్టెంట్స్ యొక్క సమస్యలను పిడి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని వారు తెలిపారు.

# సచివాలయ సిబ్బందితో ఎం.పి.డి.ఓ.సమావేశం

**నందికొట్కూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మ సచివాలయ సిబ్బందితో 2024-2025 ప్లానింగ్ ప్రాసెస్ మరియు కార్డ్స్ వెరిఫికేషన్ వాటిపై సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉపయోగాల



గురించి ఎం.పి.డి.ఓ.ప్రజలకు వివరించారు, అలాగే ఎన్‌పిసిఐ ఆధార్ సీడింగ్ లింకేజీ మరియు హౌస్ హోల్డ్ జియో ట్యాంగిగ్ త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బంది సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయితీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్ అసిస్టెంట్, స్తానికులు పాల్గొన్నారు.

# హౌస్ హోల్డ్ జియో ట్యాగ్‌పై ప్రత్యేక సమావేశం

**వెలుగోడు, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఎస్బీఐ బ్యాంకు అకౌంట్ ఓపెనింగ్, హౌస్ హోల్డ్ జియో ట్యాగ్‌పై పంచాయితీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు డిఎల్డిఓ మరియు ఎంపీడిఓ మధుసూధన్‌రెడ్డిలు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హౌస్ హోల్డ్ జియో ట్యాగ్‌పై ఈసర్వీసెస్‌ల మీద ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



# తెలుగు బాప్టిస్టు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** స్టాంటన్ స్మారక తెలుగు బాప్టిస్టు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిషన్ సభ్యులు తెలిపారు. నగరంలోని శ్రీనివాసనగర్ వద్ద నున్న స్మారక తెలుగు బాప్టిస్టు సంఘం చర్చిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ చర్చికి సంబంధించిన ఎన్నికలు నిర్వహించుటకు ముందుగా అందరికి తెలియపరిచామన్నారు. పదిమంది కార్యవర్గ సభ్యులకు సంబంధించి మొదటి ఐదు మంది నామినేషన్ వేయగా అందులో ఒకటి ఉపసంహారించుకోవడంతో నలుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని రెండవ విడతలో ఐదు మంది నామినేషన్ వేయడంతో పోటీ లేనందున ఏకగ్రీవంగా అందరిని ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిషన్ చైర్మన్ ఎన్ చంద్రశేఖర్ తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడ్డ సభ్యులు ఎంఎల్ గ్లోరి ప్రకాష్ జనరల్ బాడీ చైర్మన్, సెక్రెటరీగా రవిచంద్రకాంత్, ట్రెజరర్‌గా ఎన్ డేవిడ్ పాల్, స్టాండింగ్ కమిటీ సెక్రెటరీగా వి జాన్ బోయల్, బి రాజశేఖర్ సీనియర్ డికాన్, సిహెచ్ సరోజమ్మ సీనియర్ డికానస్, ఆర్ బేబి రాణి సండేస్కూల్ సూపరింటెండెంట్, బి వసుంధరాదేవి యూత్ డైరెక్టర్, జోసప్ మనోహర్ ప్రాపర్టీ కమిటీ చైర్మన్, ఎం దేవ కృప మహిళా అసోసియేషన్ ప్రసిడెంట్ వీరంతా ఆదివారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. కార్యక్రమంలో గడియాన్ గాడితో పాటు చంద్రశేఖర్, కృపానందం, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌టిఐ సమాచారంపై డిఎల్‌పిఓ విచారణ

**రచ్చుమర్రి(మంత్రాలయం), నవంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణలపై డిఎల్‌పిఓ నూర్జహాన్ శుక్రవారం విచారణ చేశారు. ఫోరంఫర్ ఆర్‌టిఐ జిల్లా కన్వీనర్ విజయ్‌కుమార్ గ్రామంలో జరిగిన ప్రభుత్వ పనులు, నిధుల వినియోగంపై ఆర్‌టిఐ ద్వారా సమాచారాన్ని అడిగారు. 30రోజుల్లో సమాచారం ఇవ్వాలి ్ ఉండగా నాలుగు నెలలకు పంచాయతీ కార్యదర్శి సమాచారం అందించారు. అయితే ఈ సమాచారంపై అసంతృప్తి వ్యక్తం కావడంతో ప్రత్యేక అధికారిణి నియమించి విచారణ చేయాలని విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు విచారణ చేసినట్లు డిఎల్‌పిఓ తెలిపారు. పంచాయతీ కార్యదర్శిని వివిధ అంశాలపై వివరాలు సేకరించారు. సమాచారం అసంతృప్తిగా ఉండడంతో త్వరలోనే పూర్తి సమాచార ం అందించాలని పంచాయతీ కార్యదర్శిని డిఎల్‌పిఓ ఆదేశించారు. వీరివెంట ఆర్‌టిఐ సభ్యులు బొగ్గులతిక్కయ్య గ్రామస్తులు హుసేని, యాగంటి ఈరన్న, చిదానంద, తలారి హనుమంతు, పక్కిరప్ప తదితరులు ఉన్నారు.



# ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** నగరంలోని ఎర్రబురుజు పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని ఖిల్లా వీధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు పాల్గొని కీటక జనితా వ్యాధులపై పరిసరాలు, పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, కలరా టైఫాయిడ్ వంటి వ్యాధులు దరిచేరవని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటిస్తా దోమలను గుడ్డు లార్వా పూపా దశలోనే చంపి వేయగలుగుతామని తద్వారా ఎటువంటి జ్వరాలు, వ్యాధులు సంక్రమించవని వివరించారు. ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలతో కలిసి కాలనీలో ప్రతి ఇంటింటికి తిరిగి దోమ లార్వాలను ప్రదేశాలను గుర్తించి వాటిని నాశనం చేయాలన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలతో లార్వా ఉన్న ప్రదేశాలపై పిచికారి చేయించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్య విద్యాబోధకురాలు పద్మావతి, సచివాలయ ఆరోగ్యకార్యకర్త రామసుబ్బమ్మ, ఆశా కార్యకర్తలు, ప్రాజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.



# అనాధ వృద్దులకు దుప్పట్లు..

**కోడుమూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :** స్థానిక స్నేహ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాధలకు దుప్పట్లు అందించి మానవతను చాటుకున్న వారి కుటుంబం చల్లగా ఉండాలని వృద్దులు దీవనెలు అందించారు. గత వారం రోజుల నుంచి ఎముకలను కొరికే చలితో జనజీవం వణికిపోతుంది. ఇలాంటి శీతల వాతావరణంలో దిక్కు మొక్కులేని వారికి ఆశ్రయం కల్పించిన నిర్వాహకుల మందిరంలో ఉన్న 17 మంది వృద్దులు ప్రతి రోజు చలితో పడుతున్న బాదలు అన్ని ఇన్నీ కావు. ఈ ఇబ్బందులను గుర్తించిన స్థానిక భవాన్ని మాలధరణలను స్వీకరించిన తెలుగుదేశం నాయకులు బడెసాగౌడ్ స్వామి వారి బృందం ముందుకు వచ్చి తన వంతు సహయంగా చలి నుంచి కొంత వరకైన విముక్తి కల్పించాలనే లక్ష్యంతో వారికి దుప్పట్లు అందించి ఔదార్యాని ్ న చాటుకున్నారు. ఇలాంటి వాటిపై ప్రతి ఒక్కరూ మానవతను చూపి ఆనాధలుకు అండగా నిలువాల్సి న బాద్యతను మరువరాదని బడెసాగౌడ్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భవాన్ని మాలధరలను స్వీకరించిన స్వాములు రాముడు, భాగ్యమ్మ, నరసింహాగౌడ్, మధుమతి, వీరేష్‌గౌడ్, హుస్సేన్, లక్ష్మన్న, భాస్కర్, రామాంజినేయులు, రామేశ్వరమ్మ, లక్ష్మీ, దేవమ్మ, చాకలి వీరేష్‌లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ..

**దేవనకొండ, నవంబరు 22, ప్రభాతవార్త :** దేవనకొండలోని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రంను జిల్లా క్షయా మరియు లెప్రసీ అధికారి మల్లికార్జున్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఏఎన్‌ఎంలకు, ఎం.ఎల్.హెచ్.పిలకు క్షయ మరియు లెప్రసిపై డాక్టర్లు విజయభాస్కర్, కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి మరియు లెప్రసిపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ల్యాబ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ లెప్రసి ఆఫీసర్ మోహన్‌దాస్, క్షయ సూపర్‌వైజర్ వీరన్న, స్థానిక సూపర్‌వైజర్లు హనుమంతమ్మ, రంగస్వామి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియను విమర్శించేస్థాయి మీకు లేదు

**ఆళ్లగడ్డ, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అసెంబ్లీ సమావేశంలో ప్రజల సమస్యలపై మాట్లాడిన తీరును విమర్శించేస్థాయి కిశోర్‌రెడ్డికి లేదని టిడిపి నాయకులు సింగం భరత్‌రెడ్డి, కౌన్సిలర్ ఉశేన్ బాషా, సిద్ది సత్యం, మాజీ జడ్పీటిసి చాంద్‌బాషా, పత్తి పాపిరెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నివాసం టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్ ్న ప్రజల ఉద్యోగుల సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యేపై బురదజల్లే మాటలు మాట్లాడడం సరికాదన్నారు. అసెంబ్లీ నియమాలు నీకు ఎలా తెలుస్తాయి నీవు వార్డు మెంబర్ కాదు, సర్పంచ్ కాదు మీరొక సామాన్య ఓటరు అంతే అలాంటి మీరు ఎమ్మెల్యే అఖీల ప్రియను విమర్శించే అర్హత ఉందా అని ఆలోచించుకోవాలని తెలిపారు. మీ పబ్లిసిటి పిచ్చికోసం ఎమ్మెల్యేపై ఏదైనా మాట్లాడితే ఫోకస్ అవుతానని అనుకోవడం హాస్యాస్పదం అన్నారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ఆళ్లగడ్డ తాలూకాలో నష్టపోయిన రైతుల అందరికి గురించి సిఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తున్నారని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా కృషిచేస్తున్నారన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యేను విమర్శించేస్థాయి మీది కాదని తెలుసుకోవాలన్నారు



# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి..

**:- లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్**

**చిప్పగిరి, నవంబరు 22, ప్రభాతవార్త :** రక్తదానం చేసి ఆ ప్రాణాలు కాపాడి ప్రాణదాతలు కండని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ పేర్కొన్నారు. శుక్రవారం చిప్పగిరిలో విలేకర్ల సమావేశంలో లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని ఆర్టి చిన్నపిల్లల ఆసుపత్రిలో 9సం॥ల క్రిష్ణప్రియకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ బంధువులు గుంతకల్ ఆర్గనైజేషన్‌ను సంప్రదించారు. దీంతో స్పందించిన ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ఈ విషయాన్ని రిటైర్డ్ ఆర్మీ మారుతి హరిప్రసాద్‌కు తెలియజేసి ఓ పాజిటివ్ రక్తాన్ని సకాలంలో ఇప్పించాడు. దీంతో ఆర్‌టి చిన్నపిల్లల వైద్యులు, సిబ్బంది మాట్లాడుతూ పేషెంట్‌కు ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం కాగా రక్తదాత ఓ పాజిటివ్ రిటైర్డ్ ఆర్మీ మారుతి హరి ప్రసాద్ ఫోన్ కాల్‌తో స్పందించి వెంటనే గోపి బ్లడ్ బ్యాంక్‌కు వచ్చి రక్తదానం చేశాడు. సకాలంలో స్పందించిన రిటైర్డ్ ఆర్మీ మారుతి హరిప్రసాద్‌కి నిండు ఆయురారోగ్యాలు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు, లెజెండ్ టీం కోరుకుంటున్నామన్నారు. నువ్వు ఇచ్చే రక్తం దానమైతే మరొకరికి ప్రాణం నిలబెడుతుందని కొనియాడారు. గుంతకల్లు బ్లడ్ లెజెండ్ ఆర్గనైజేషన్ ద్వారా అనేకమంది రోగులకు చుట్టుముట్టు ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో రక్తదానం చేయించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినట్లు తెలిపారు. ముున్ముందు కూడా లెజెండ్ ఆర్గనైజేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు ప్రజల కోసం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెజెండ్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, పేషెంట్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 29,30న జరిగే లక్షబిల్వార్చన, లక్షకుంకుమార్చలో పాల్గొనండి

**నంద్యాల, నవంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి :** మహానంది పుణ్యక్షేత్రములో కార్తీక మాసము పురస్కరించుకుని ఈ నెల 29,30తేదీలో జరిగే కార్యక్రమాలో పాల్గొన్ని ఈశ్వరుని కృపకు పాత్రులు కావాలని ఈఓ శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారము మహానందిలోని పరిపాలన భవనములో ఈఓ విలేకర్లతో మాట్లాడుతూ కార్తీమ మాసములో అదికముగా భక్తులు వస్తున్నారని చెప్పారు. వారందరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తు దేవుడి దర్శనము కల్పిస్తున్నామని చెప్పారు. రేపు మరునాగు ఇంకా అదికముగా భక్తులు వస్తారని చెప్పారు. వారికి ఎలాంటి అసౌకర్యము లేకుండా ఏర్పాట్లు చేపట్టామని అయన చెప్పారు. అలాగే దాతల సహకారములో ఈనెల 29వ తేదిన లక్ష బిల్వార్చన కార్యక్రమము 30వ తేదిన లక్ష కుంకుమార్చాన కార్యక్రమము చేపట్టుతున్నట్లు అయన చెప్పారు. ఇందులో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని ఈశ్వరుని కృపము పాత్రులు కావాలని కోరారు. దేవాలయంలో జరిగిన వివిద ఘటనల గురించి అయను ప్రష్నించగా సమాదానము దాట వేశారు. అలాగే దేవాలయం అన్నదాన కార్యక్రమానికి కూరగాయలు కొనడము లేదని దాతలు సహకరిస్తున్నారని చెప్పారు. గతంలో దాదాపు కొన్ని ఏడ్ల నుండి ఇచ్చే దాత ఏమైనాదని ప్రశ్నించగా అయన ఇవ్వను అని చెప్పాడము జరిగిందని చెప్పారు. నూతనంగా నంద్యాలో ఉన్న ఇన్‌డక్సు అనుప త్రి వైద్యులు ముందుకు రావడము జరిగిందని చెప్పారు. అలాగే దేవాలయంలో వేద పడింతుడిపై ఓ దాత చెయ్యి చేసుకున్న విషయాన్ని దుర్భాషలాడిన విషయమై సమాదానము చెప్పాలని కోరగా అయనకు మర్యాద ఇవ్వలేదని దూషించాడని పండింతుడు చెప్పారు. ఇటీవల జిల్లా కలెక్టరు పూజకు రావడము అమెకు తాను విఐపి దర్శనము చేయించామని అదే దర్శనము తనకు ఎందుకు చెయించరని అమర్యాదగా ప్రవర్దించాడని పండితుడు చెప్పారు. మేము అసంఘటనపై ఎవరికిపిర్యాదు కూడా చెయ్యలేదని మేము ఇక్కడ లోకకళ్యాణము కోసం అర్చనలు చేస్తున్నాము అందుకే అందరు బాగుండాలని అ ఈశ్వరుని ద్యానిస్తున్నామని చెప్పారు. కూరగాయల విషయంపై వివరణ కోరగా అయనకు ఇష్టము లేదని చెప్పాడు అందుకే అయన సన్నిదిలో ఎవరికి లోటు రాకుండా మరోక దాతను ఈశ్వరుడే పంపాడని చెప్పారు.



# హైజిన్ కార్నర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న యం.ఇ.ఓ.

**నందికొట్కూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నందు ర్పాటు చేసిన హైజిన్ కార్నర్ సెంటర్ ను మండల విద్యాధికారి పి.సుభాన్ ప్రారంభించారు. శుక్రవారం డెటాల్ బనేగా స్వస్థ ఇండియా గ్రామాలయ సార్డ్స్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పిడతల పుల్లన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎం.ఇ.ఓ. మాట్లాడుతు విద్యార్థులు అందరు భోజనానికి ముందు భోజనం తరువాత వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ-2 శ్రీనువాసులు, ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ది పనులకు నిధులు మంజూరు చేయండి

**-సిఎం చంద్రబాబుకు రాఘవేంద్రరెడ్డి విన్నపం**

**మంత్రాలయం, నవంబర్ 22, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరుచేసి ఆదుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సిఎం చంద్రబాబును కోరారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సిఎంక్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణం, ఎత్తిపోతల పథకాల నిర్మాణాలకు నిధులు మంజూరుచేసి ఆదుకోవాలన్నారు. మంత్రాలయం నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం కావున కనికరించి విరివిగి నిధులుమంజూరుచేసి ఆదుకోవాలన్నారు. వీరివెంట యువనాయకులు రాకేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# వైభవంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట

**చాగలమర్రి, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామ సమీపంలో వెలసిన అంబాపురం శ్రీఆభయాజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు నరసింహాశాస్త్రీ, కలశ పూజ వివిధ హోమాలు నిర్వహించి అనంతర ం విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈపూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. మండల ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ మరియు సీడ్స్ దుకాణాల ఆధ్వర్యంలో దుకాణాల సంఘం అక్కడికి వచ్చిన భక్తులందరికి అన్నదానం నిర్వహించారు. ఈకార్య క్రమంలో కమిటీ సభ్యులు, దాతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**- వ్యవసాయాధికారి జ్యోతి**

**కొలిమిగుండ్ల, నవంబర్22, ప్రభాతవార్త:** రైతులు పంటల్లో సస యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారిణి బి.జ్యోతి రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మీర్జాపురం రోడ్డు పక్కన ఉన్న కందిపంట చేనును మండల వ్యవసాయాధికారి బి.జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుగు, గూడుచుట్టు పురుగు, శనగపచ్చ పురుగు మరియు కాయ ఈగ యొక్క సస యరక్షణ చర్యలు చేపట్టాలని ఆమె రైతులకు తెలియజేశారు. ఇమా మెక్టిన్ బెంజోయెట్ 0.4గ్రాములు లీటరు నీటికి మరియు నోవాల్‌రాణ్ 0.5మి.లీటర్ల నీటికి కలిపి మొగ్గ బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. పైరులో మచ్చలపురుగు మరియు కాయ ఈగ రెండింటి ఉధృతిని గమనించినట్లయితే క్లూబెండమైడ్ 0.2ఎం.ఎల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే సమర్ధవంతంగా నివారించవచ్చన్నారు. దీర్ఘకాలిక కంది రకాలను సాగు చేస్తున్న రైతులు పాంటాక్ ప్లాస్ 100ఎం.ఎల్ మందును 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే అధిక పూత ఏకకాలంలో పొందవచ్చునని ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయాధికారి జ్యోతి తెలిపారు.



# విదేశాలకు విస్తరించిన జగన్ అవినీతి..!

**:- ఆంధ్రుల పరువు తీసిన జగన్ క్షమాపణలు చెప్పాలి : టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ**

**పెద్దకడుబూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** మాజీ సిఎం జగన్ అవినీతి విదేశాలకు విస్తరించిందని, ఆంధ్రుల పరువు తీసిన జగన్ రాష్ట్ర ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని టిడిపి రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో భారీ సౌరవిద్యుత్ ప్రాజెక్టు కట్టేందుకు ఆదానీ సంస్థల ద్వారా అప్పటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.1750కోట్లు లంచం తీసుకున్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ నిర్ధారించిందన్నారు. దీంతో తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. అధిక ధరలకు సౌర విద్యుత్ కొనేందుకు లంచం తీసుకున్నట్లు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ అనే అమెరికా సంస్థ వెల్లడించిందని వైకాపా ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థలో 2021లో పంపిణీ సంస్థలు కుదుర్చుకున్న సౌర విద్యుత్ ఒప్పందంలో ఈ అవినీతి చోటుచేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ ఆదానీ, సాగర్ ఆదానీ మరో 8మందిపై కేసు నమోదు చేసినట్లు అమెరికా ప్రభుత్వం వెల్లడించిందని ఆయన గుర్తు చేశారు. మాజీ సిఎం జగన్ అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమని ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే దిశగా తీసుకెళ్లడం సిగ్గుచేటన్నారు.



# ఘనంగా కార్తీక వనమహోత్సవం



**చాగలమర్రి, నవంబర్ 22, ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల హెచ్ఎం కోటయ్య ఆధ్వర్యంలో కార్తీక వనమహోత ్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓలు అనురాధ, నయాంతుల్లాలు పాఠశాల అవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కార్తీక వనభోజనకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జల్సా గౌస్, పాఠశాల వంట నిరా ్వహకుడు జట్టి నాగరాజు, ఉపాధ్యాయులు ఐడికే శాస్త్రీ, సురేష్‌ప్ప, మహబూబ్ బాష, శివశంకర్, నారాయణ మూర్తి, మహబూబ్ బాష, రాజశేఖర్‌రెడ్డి, కళ్యాణి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు అడ్డుకట్టకు సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**కోడుమూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :** దొంగతానలకు అడ్డుకట్ట వేయాలంటే ప్రతి ఒక్కరూ సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని స్థానిక వ్యాపారస్థులకు కోడుమూరు ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు సూచనలిచ్చారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని అన్ని రంగాల వ్యాపార సంస్థల నిర్వాహకులకు దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో జరిగే దొంగతనాలపై తాము ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తున్నామని, వీటితో వాటిని పూర్తి స్థాయిలో నిలువరించేందుకు అవసరమయ్యే చర్యలన్నీ తీసుకుంటున్నామన్నారు. వీటితో పాటు పట్టణంలోని వ్యాపరస్థులంతా వారి దుకాణాల దగ్గర తప్పని సరిగా సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా దుండగులను పట్టుకునే అవకాశాలు ఉంటాయని సూచించారు. గత రెండు రోజుల కింద పట్టణ శివారు కాలనీల్లో జరిగిన చైన్ స్నాచర్‌కు పాల్పడిన వారిని పట్టుకునేందుకు గస్తీగా ప్రత్యేక బలగాలతో గాలిస్తున్నామన్నారు. అందుకే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఇటు ప్రజలు, వ్యాపారంగ నిర్వాహకులంతా సహకరించాలని కోరారు.



# వైసిపి నేతలకు వత్తాసు పలుకుతున్న ఏపిఓ..!

**:- మాజీ ఎంపిటిసి శంకర్**

**మద్దికెర, నవంబరు 22, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారలేదని అగ్రహారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి శంకర్, శ్రీనివాసులు మండిపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏపిఓగా విధులు నిర్వహిస్తున్న అధికారి వైసిపి నాయకులకు, కార్యకర్తలకు వత్తాసు పలుకుతూ వారు చెప్పినట్లుగా వ్యవహరిస్తూ ఉన్నారు. మండలంలో ఉన్న ప్రజలందరిని ఒకే విధంగా చూడాలన్నారు. మండలంలోని బసినేపల్లి, మదనంతపురం, హంప, బొమ్మనపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజలు వలసబాట పట్టినా ఈ అధికారులకు కనిపించడం లేదా..అన్నారు. నూతన జాబ్‌కార్డు కొరకు కార్యాలయానికి వచ్చిన ప్రజలతో అధిక మొత్తంలో సిబ్బంది వసూళ్లు చేస్తున్నారని పలుమార్లు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఈ విషయాలన్నింటిపై నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులకు త్వరలోనే ఫిర్యాదు చేస్తామని వారన్నారు. ఈ విషయంపై ఏపిఓ నర్సిరెడ్డిని వివరణ కోరగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు నా దగ్గరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే వారిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ఏ పార్టీకి వత్తాసు పలకడం లేదని, ఉపాధి కోరుకున్న ప్రతిఒక్కరికి పని కల్పిస్తామని, వలసలు నివారించడంలో ముందుంటామన్నారు.



# ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ తులసిరెడ్డి**

**బనగానపల్లె, నవంబర్22, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిట్టపల్లె, కాపులపల్లె గ్రామ సర్పంచ్ యడమకంటి తులసిరెడ్డి, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మయ్య, పంచాయతీ కార ్యదర్శి మనో హర్‌రెడ్డిలు తెలిపారు. మిట్టపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ యడమకంటి తులసిరెడ్డి ఆధ్వర ్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తులసిరెడ్డి మాట్లాడుతూ మిట్టపల్లె, కాపులపల్లె గ్రామాల్లో చేయాల్సిన ఉపాధిహామీ పథకం పనులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా జాబ్‌కార్డులో కొత్తగా పేరు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వడిశల రామసు బ్బారెడ్డి, ఎన్.రామసుబ్బారెడ్డి, ఎన్.వెంకటేశ్వరరెడ్డి, యెన్నం వెంకటసుబ్బారెడ్డి, హరికృష్ణారెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు మొగ్గు చూపండి-కలెక్టరు

**: జిల్లా 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు**





**నంద్యాల, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి**

రైతులు అధిక లాబాలను వచ్చే అయిల్ ఫామ్ సాగుపై మొగ్గు చూపాలని జిల్లా కలెక ్టరు రాజకుమారి సూచి ంచారు. శుక్రవారము రుద్రవరము మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై నిర్వహించిన అవగామణ సదస్సు లో కలెక్టరు పాల్గొ న్నారు. ఈసందర్బ ముగా కలెక్టరు మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా అదిక లాబాలు నిచ్చే అయిల్ ఫామ్ సాగుపై మొగ్గుచూపి మంచి దిగుబడులు సాదించాలన్నారు. ప్రభుత్వం కూడా అయిల ఫామ్ సాగును ప్రోత్స హిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. జిల్లాలో అరు లక్షల ఎకరాల భూముల్లో రైతులు సాగు చేసుకుంటున్నారని ఇందులో దాదాపు 5లక్షల ఎకరాలు వివద సాగునీటి ప్రాజెక్టులు కాలువల కింద సాగు నీరు అందుతుందన్నారు. ఉద్యాన పంటల కింద దాదాపు లక్ష ఎకరాల్లో సాగవుతున్నాయని ఇందులో 400 హెక్టార్లలో అయిల్ ఫామ్ సాగువతోందని జిల్లాలో ఇంకా ఉదా ్యన పంటలు సాగు చేసుకునే అవకాశము ఉందని రైతులకు లాభదాయకంగా అయిల్ ఫామ్ సాగు పంటల వైలు రైతులు ముందుకు రావాలన్నారు.వంట నూనెలలో అనేక హెచ్చతగ్గులు ఉండడం వల్ల విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న నేపద్యములో కేంద్ర ప్రభుత్వం అయిల్ ఫామ్ సాగుకు పెద్దఎత్తున ప్రోత్పహిస్తూ నేషనల్ మిషన ఫర్ ఎడిబుల అయిల్ స్కీమును ప్రవేషపెట్టిందన్నారు ఇందులో బాగంగానే నాలుగు కంపెనీలు ముందుకు వచ్చాయని మొదటి విడతలగా 100హెక్టార్లు 3 ఎఫ్ అయిల్ ఫామ్ ప్రవేటు లిమటెడ్ కు ఇచ్చామని కల్కెరు చెప్పారు. అయిల ఫామ్ మొక్కలను నాటిన తర్వాత నాలుగో సంవత్స రము నుండి దిగుబడులు ప్రారంభము అవుతాయనిచెప్పారు.కోస్తా తీరం వెంట రోడ్డుకు ఇరువైపుల అయి ల్ ఫామ్ సాగు తోలగు అది కముగా ఉన్నాయిన అదిక వర్షాలు ఉష్ణాగ్రతలను తట్టుకునే ఈ అయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. అయిల్ ఫామ్ సాగుకు తగినంత నీటి సౌకర్యము కల్పిస్తే మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఎన్అర్ఈజీయస్ కింద అయిల్ పామ్ సాగును చేపడుతున్నట్లుగఇప్పటికే నంద్యాల కొత్తపల్లె, మిడుతూరు ప్యాపలి, బండిఅత్మకూరు మండలాల్లో అయిల్ ఫామ్ సాగువతుందన్నారు. వచ్చే ఏడాది 1000హెక్టార్లఓ అయిల్ ఫామ్సాగుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు తెలిపారు. రుద్రవరము మండలంలో ఎర్ర నేలలు అయిల్ ఫామ్ సాగుకు అనుకూలమని రైతులందరు అయిల్ పామ్ సాగుపై దృష్టి సారించి అదిక దిగుబడులు సాదించి అర్థిక ప్రయోజనము సొందాలని కలెక్టరు అకాంక్షించారు.అయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే లాబాల గురించి రైతులకు పూర్తిస్థాయిలో అవగామన కల్పిస్తూ అసకి ్త కలిగిన ఉన్న రైతులలకు అయిల్పామ్ సాగు చేసేలా చూడాలని ఈ సందర్బముగా కలెక్టరు ఉద్యానవాక అదికారులను అదేశించారు. కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినిమోగము చేసుకోవాలని రైతులకు కలెక్టరు విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాక అదికారి నాగరాజు, డ్వామా పిడి జనార్దన్రావు తదితరులు కలెక్టరు వెంట ఉన్నారు. అంతకు ముందు మహానంది మండలం గాజులపల్లె గ్రామ రైతు వేసిన ఐదు ఎకరాలు రోజా పూల తోటను పరిశీలించి చక్కగా ఉందని ప్రశంసిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# నల్లమల అటవీ ప్రాంతంలో నాటుసారా స్థావరాలపై మెరుపు దాడులు

**1400ల లీటర్ల బెల్లం ఊట ద్వంశం, 10లీటర్ల నాటుసారా స్వాదీనం : ఎక్సైజ్ సిఐ కిషోర్కుమార్**



**ఆత్మకూరు, నవంబర్22,ప్రభాతవార్త:**

నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో నాటుసారా తయారి బట్టీలపై శుక్రవారం నాగులూటి చెంచు గూడెం సమీపంలోని అటవీ ప్రాంతంలో 1400ల లీటర్ల బెల్లం ఊట ద్వంశం చేసి 10లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కిషోర్కుమార్ మీడియాకు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు ఎక్సైజ్శాఖ సర్కిల్ పరిధిలో తయారి కేంద్రాలు బట్టీలపై మెరుపు దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు కొనసాగించామని అన్నారు. నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి సారా స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా నిర్మూలనపై ఎకై ్సజ్శాఖ దాడులు కొనసాగిస్తునే ఉంటామని తెలిపారు. ముఖ్యమంగా గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా విక్రయ వ్యాపారాలు కొనసాగితే గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్సైజ్శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలలో నాటుసారా తయారి అమ్మకాలను పాల్పడితే వెంటనే గ్రామ ప్రజలు ఈ ఫోన్ నెంబరులు 9440902585, 9177299067, 8328307774 అమ్మకాలు పాల్పడుతున్న వారిపై ఎక్సైజ్శాఖ అధికారులకు సమాచారం తెలియాల్సి న వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వివరించారు. ఈ దాడుల్లో పి.జగదీష్, ఎన్.వీరస్వామి, బాదుల్లా, క్రిష్ణుడు, సత్యనారాయణ రాజు, తిక్కయ్య, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.



# వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలి..!

**– ట్రాఫిక్ సిఐ గంటా సుబ్బారావు**



**ఆదోని,నవంబరు 22,ప్రభాతవార్త**

వాహనదారులు రహదారి నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ సిఐ గంటా సుబ్బారావు అన్నారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు శుక్రవారం విజిబుల్ పోలీసింగ్,వెహికల్ చెకింగ్లో భాగంగా పట్టణంలోని ఆస్పరి బైపాస్ రోడ్డు సర్కిల్ నందు వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహన దస్త్రాలను తమవెంటే ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ట్రాఫిక్ నిర్వహణ.. సురక్షిత నగరాల రూపకల్పకే ఫ్లైట్ పెట్రోల్



**కర్నూలు విద్య, నవంబర్ 22, ప్రభాతవార్తః**

ట్రాఫిక్ నిర్వహణ సురక్షిత నగరాల రూపకల్పనకే ఫ్లైట్ పెట్రోల్ సొల్యూషన్ ఆధునాతన డ్రోన్ సాంకేతికతతో భద్రత మారుస్ ్తందని ఐడియా ఫోర్జ్ ఉత్పత్తి వ్యూహాత్మక భాగస్వామ్యాల హెడ్ ఎజిలన్ నమ్మరన్ పేర్కొన్నారు. ఈసందర ్బంగా ఆజయ్ సింగ్ డెహ్రాడూన్ లతో కలిసి ఎజిలన్ నమ్మరన్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఉల్లంఘనల సమస్యలు అధిగమించడానికి, నేరాలను నిరోధించడానికి ఏఐ అధా రిత వ్యవస్థను పరిచయం చేసేందుకు నగర పోలీసులు పరిశీలిస్తు న్నారన్నారు. ఈ వ్యవస్థ ఆటోమేటిక్ ఈ చలాన్లను జారీ చేసేం దుకు అనుమతిస్తుందన్నారు. దీంతో పోలీసుల ప్రమేయం తొల గింపు పెనాల్టీల కోసం వెచ్చించే సమయం ఆదా అవుతుందన్నారు. ఫేస్ రికగ్నిషన్ సాంకేతికత సాయంతో నేరస్థుల కదలికలను పరిశీ లించడం చేయడంలో అప్రమత్తతను పెంచడం నేరాల నివారణకు సహాయపడుతుందన్నారు. హెల్మెంట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడపడం, జీబ్రా క్రాసింగ్లను విస్మరించడం వంటి నేరాలకు జరిమానాలు జారీచేయడం జరుగుతుందన్నారు. త్వరలో నేర కార్యకలాపాలు విడియో సాక్ష్యాలు సంగ్రహిచడంలో వేగవంతమైన చర్యలు ప్రారంభించడంలో ప్రజలకు భద్రత గణనీయంగా పెంచడంలో డ్రోన్ కెమెరాలు కీలక పాత్ర పోసిస్తునా ్నయన్నారు.

# వెంకట్రామిరెడ్డి మృతి బాధాకరం

**– మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, నవంబర్22, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని తమ్మడపల్లె గ్రామ సర్పంచ్, వైఎస్సా ర్సీపీ నాయకుడు యెన్నం వెంకట్రామిరెడ్డి(58) మృతి బాధాకరమని బనగానపల్లె మాజీ ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డి అన్నారు. యెన్నం వెంకట్రామిరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్ యం తో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత ్స పొందుతూ మృతి చెందారు. వెంకట్రామిరెడ్డి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడంతో విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన నివాసానికి చేరుకుని యెన్నం వెంకట్రామిరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెలే ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెలే ్య కాటసాని మాట్లాడుతూ యెన్నం వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి నుంచి కాటసాని కుటుంబానికి ఆప్తులని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని వెంట అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ సర్పంచ్ మధు, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, జిల్లెల్ల శంకర్రెడ్డి, కొత్తపేట రాఘవరెడ్డి, బంది బ్రహ్మానందరెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, సిద్దంరెడ్డి రాంమోహన్రెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, జిల్లెల్ల శివరామిరెడ్డి, నందివర్గం మెటికెల నారాయణ, కాపులపల్లె రామకృష్ణారెడ్డి, పసుపల సన్నల జనార్దన్రెడ్డి, ఆయా గ్రామాల వైసీపీ సర్పంచ్లు,

# పార్టీకోసం పనిచేసిన మరికొందరి పదవుల కోసం కృషిచేస్తా : పి తిక్కారెడ్డి




**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 22, ప్రభాతవార్తః**

తెలుగుదేశం పార్టీలో పనిచేసిన మరికొందరికి ప్రభుత్వ పదవులు ఇప్పించేందుకు కషిచేస్తానని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి అన్నారు. ఈసందర్బంగా శుక్రవారం ప్రభుత్వ పరంగా పదవులు పొందిన వారిని సన్మానించారు. ఇప్పటి వరకు జిల్లాలో కుడా చైర్మన్గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కురువ ఫెడరేషన్ చైర్మన్గా యం దేవేంద్రప్ప, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్గా కప్పట్రాళ్ల బొజ్జమ్మకు అవకాశం లభించిందన్నారు. అదేవిధంగా కార్పొరేషన్లలో సభ్యులుగా రాష్ట్ర సివిల్ సప్లయి డైరెక్టర్గా లక్ష్మీనారాయణ, టూరిజం డైరెక్టర్గా షేక్ ముంతాజ్, వాల్మీకి ఫెడరేషన్ సభ్యులుగా బి సంజీవలక్ష్మీ, ఆర్యవైశ్య కార్పొరేషన్కు నాగేంద్రకుమార్, మాల, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లుగా పి రవికుమార్, ధరూర్ జేమ్స్ లు, నాయి బ్రహ్మణ ఫెడరేషన్కు విజయ కుమార్, కురువ ఫెడరేషన్కు సభ్యులుగా వెంకటరాముడు, శ్రీనివాసులు, రామకృష్ణలను నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు, పల్లా శ్రీనివాస్యాదవ్లకు ఈసందర్బంగా టిడిపి తరుపున ప్రతే ్యక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వై నాగేశ్వర్రావు యాదవ్, పి అమర్నాథ్రెడ్డి, మీనాక్షీనాయుడు, డి సుందర్రాజు, సోమిశెట్టి నవీన్, పేరుపోగు రాజు, జె తిరుపాల్బాబు, ఎస్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి ; డీఈఓ

**– చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్**



**గడివేముల, నవంబర్22, ప్రభాతవార్త;**

2025 మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థు ్థలు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణఅలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నంద్యాల డీఈఓ పి.జనార్థన్రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా విద్యార్థులకు డీఈఓ భోజనం వడ్డించారు. అలాగే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో సమావేశమై వారికి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి కావాల్సి న సూచనలు తెలియజేశారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఎస్ఏ పరీక్షలు 1, 2లలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థు లను, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్రెడ్డిని డీఈఓ శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడం కోసం ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించు కుని అమలు చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలోకి కె.సి.కెనాల్ నీరు వచ్చిన విధానాన్ని పరిశీలించి మరోసారి నీరు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ను కోరారు. డీఈఓ వెంట నంద్యాల జిల్లా ఉర్దూ డీఐ హస్ముద్దీన్, గడివేముల విద్యాశఖ అధికారి ఎన్.విమలావసుంధరదేవి, ప్రధానోపాధ్యాఉలు జె.రాజేంద్రప్రసాద్, సర్పంచ్ బి.ఎస్.రామ్మోన్రెడ్డి, ఏపీపీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**నంద్యాల, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిది**

పట్టణంలో నేరాల కట్టడికి, నేరాల నాయంత్రనకు ప్రతి ఒక్కరు సహకరి ంచాలని డియస్పి శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారము యస్పి అదేశాల మేరకు లార్జీ యజమానులతో స్థానిక రామకృష్ణా డిగ్రీ కాలేజి అడిటోరియంలో సమావేషము నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూనేరాల నియంత్రలో బాగంగా లార్జీలపై నిఘా ఉంచాలని పట్టణ మరియు పోలీసులు పనితీరు వారిని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యగంగ లాడ్జిల యందు తప్పని సరిగా సిసకెమరాలు ఏర్పా టు చేసుకోవాలని ఎక్కువ రోజులు ఎవరు ఉంటున్నారని అటువంటి వారిపై నిఘా ఉంచి వారి వివరాలు పోలీసులకు అందించాలి లాడ్జికి వచ్చిన వారి నుండి అదారు కార్డు తప్పని సరిగా తీసుకోవాలని మరియు వారి చిరునామతో కూడిన పూర్తి వివరాలు తీసుకోవాలన్నారు. పట్టణంలో భవన నిర్మాణాల కొరకు చాలా మంది వివిద రాష్ట్రాలనుండి అనగా బీమార్, పశ్చిమబెంగాల్, ఓరిస్సా, ఉత్తర్నదేవ్ మొదలగు ప్రాంతాల నుండి పనిచేసుకోవడానికి కొత ్త వారు రావడము జరుగుతుంది. అటువంటి వారిపై నిఘా ఉంచాలి.లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా లాడ్జి యజమానులు తగిన చర్యలు తీసుకోవాలి. ఏదైన అనుమానము ఉంటే తప్పనిసరిగా సంబందిత పోలీసు అదికారులకు సమాచరాము అందించాలన్నారు. లాడ్జి యజమానులు తప్పనిసరిగా ప్రతి 24గంటలకు ఒక సారి ఎంత మంది కొత్త వ్యక్తులు వచ్చారు. అనే విషయం సంబందిత పోలీసు అదికారులకు సమాచారము పంపాలి. రోజూ రోజూకు నేరాల పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరు నేరాలపై అవగామణ కలిగి ఉండాలన్నారు. అప్రమత్తగా ఉండాలని మరిము ముఖ్యమైన అన్ని వ్యాపార సముదాయలయందు షాపింగ్ మాల ్స జ్యూలరీ,లాడ్జిల యందు మన్నిక కలిగిన సిసికెమెరాలు స్వచ్ఛందముగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. నేరాల కట్ ్టడికి నాయంత్రణకు అందరు సహకరించాలని కోరారు.

# ఎస్.బోయినపల్లిలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుకు ఘనసన్మానం

**- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీతతో గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు...**

**- పాఠశాల అభివృద్ధికి రూ.10లక్షల రుపాయలు విరాళాన్ని ప్రకటించిన గ్రామపెద్దలు నర్సింగ్ కాంతారెడ్డి...**



**వెల్దుర్తి,నవంబర్22,ప్రభాతవార్త**

మండలంలోని ఎస్.బోయినపల్లి హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న ఎం.ఖాజాబేగ్కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కిన విషయం తెలిసిందే.ఈ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారాలోకేష్ చేతుల మీదుగా విజయవాడలో ఇటీవల ప్రధానం చేశారు.నగదు,జ్ఞాపికతో పాటు శాలువతో ఘనంగా సత్కరించారు.తమ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పే గురువుకు రాష్ర ్ట అవార్డు దక్కడం ఎంతో సంతోషకరమని ఆ గ్రామపెద్దలు,సొసైటీ మాజీ అధ్యక్షులు నర్సి ంగ్ కాంతారెడ్డి అన్నారు.గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో కాంతారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉసిరికచెట్లుకు పూజలు చేసి కార్తీక వనభోజనాలు ఏర్పాటుచేశారు.ముందుగా సన్మాన గ్రహీత ఎం.ఖాజాబేగ్ దంపతులకు పూలమాలలు వేసి వారిని గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో గ్రామపెద్దలు, గ్రామస్తులు, హెచ్ఎం,ఉ పాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఊరేగింపు చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో అభినందన సభను ఏర్పాటుచేసి అవార్డు గ్రహీత హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్ దంపతులను గ్రామపెద్దలు కాంతారెడ్డి శాలువ,పూలమాలలు ,జ్ఞాపికను, నూతనవస్త్రాలతో సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అవార్డు గ్రహీత ఎంతో సౌమ్యుడని ఆయన క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడం వలననే అరుదైన గౌరవం దక్కిందన్నారు.హైస్కూలు అభివృద్ధికి తన వంతుగా రూ.10లక్షల రుపాయల విరాళాన్ని ప్రకటించారు.ఈ సందర్బంగా కాంతారెడ్డిని ఎంఇఓలు ఇందిర,రమేష్,హెచ్ఎం నాగేంద్రుడు, ఉపాధ్యాయ బృందం శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి ఇంతగా శ్రమిస్తూ ముందుకు సాగుతున్న పెద్దాయనకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు జనార్థన్శెట్టి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన గుడ్డు సైజు..!



**పత్తికొండ,నవంబరు 22,ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థిని,విద్యార్థులకు అందించే గుడ్డు సైజు క్వాలిటీ తగ్గిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో,అంగన్వాడీ కేంద్రంలో కూడా గుడ్డు సైజును తగ్గించారని క్వాలిటీ కంట్రోల్ నిర్లక్ష్యం వలనే ఇలాంటివి జరుగుతున్నాయని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందిస్తుంటే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటివి జరుగుతున్నాయన్నారు. క్వాలిటీ కంట్రోల్ మెయింటైన్ చేయడంలో అధికారులు ఘోరంగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు విద్యార్థులకు మెరుగైన పోషకాహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చేవరకు ఎలాంటి నిర్మాణాలు చేయరాదు



**కొత్తపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని ఎర్రమఠం గ్రామ పంచాయితీ పరిధిలో పాతసిద్దేశ్వరం సమీపంలో కొన్ని సంవత ్సరాలుగా నీటి ముంపు భూముల కోసం స్థానికులు, స్థానికేతరుల మధ్య భూ వివాదం జరుగుతుంది. ఈసమస్యపై కోర్టులో కేసు కొనసాగుతుంది. అయితే శుక్రవారం కొంత మంది స్థానికేతరులు పాత సిద్దేశ్వరం గ్రామ సమీపంలో నివాసం ఏర్పచుకోవాలని చెట్లను నరికారు. దాన్ని గమనించిన కొంతమంది స్థానికులు స్థానికేతరులతో చెట్లు నరకవద్దని గొడవకు దిగారు. దీంతో అక్కడ కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది అక్కడున్న కొంత మంది స్థానికులు తహాశీల్దార్ ఉమారాణి, ఎస్ఐ కేశవలకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకొని చెట్లను నరుకుతున ్న వారిని అడ్డుకొని ఇరువర్గాలు ఘర్షణ పడకుండా చెల్లాచెదురు చేశారు. ఇరువర్గాలతో మాట్లాడి సమస్యకు గల కారణాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత సిద్దేశ్వరం బలపాల తిప్ప, జనాలగూడెం మధ్య ఉన్న నీటి ముంపు భూముల సమస్య ఇరిగేషన్ వారి పధిలో ఉందని కోర్టులో కేసు కొనసాగుతుందని ఈభూములన్ని ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయన్నారు. ఈభూములపై 8 సంవత ్సరాల నుంచి 145 సెక్షన్ అమలులో ఉందన్నారు. అందులో ఏవరు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు భూములు సాగుచేసేందుకు అనుమతులు లేవని హెచ్చరించారు. ఏవరైనా చట్టవిరుద్దమైన చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ పెద్దన్న, వీఆర్వో మౌలాలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు ప్రతి ఒక్క విద్యార్థి కృషిచేయాలి





**కర్నూలు విద్య, నవంబర్ 22, ప్రభాతవార్తః**

ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు ప్రతి ఒక్క విద్యార్థి కృషిచేయాలని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సు లర్ ఆచార్య ఎన్టికే నాయక్ పిలుపునిచ్చారు. వర్సిటి ఓపెన్ ఎయిర్ అడిటోరియంలో గురువారం జరిగిన పీజీ ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రాంతాల నుండి వివిధ నేపథ్యాల నుండి విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సు లు చదవడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య ఆరోగ్య కరమైన సంబంధాలుండాలన్నారు. క్యాంపస్లో ర్యాంగింగ్ ఏ రూపంలో కూడ ఉండరాదని ఏవరైనా అనవసర విషయాల్లో తలదూరిస్తే తర్వాత బాధపడాల్సి వస్తుందన్నారు. అలాంటి విషయాలు తమ దృష్టికివస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్సిటిలో క్రమశిక్షణతో మెలుగుతూ అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్ డా.బి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సైన్స్ కళాశాల ప్రిన్సి పాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. విద్యార్థుల మధ ్య సహృద్భావ వాతావరణం పెంపొందించుకోవడానికి ఫ్రెషర్స్ డే లాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని వర్సిటీ ఆర్ట్స్, కామర్స్ మేనేజ్మెంట్ ప్రిన్సి పాల్ ఆచార్య ఎన్ నరసింహులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.